మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

46 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, బుధవారం 13-09-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 04 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## శ్రీవారి బ్రహోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



అమరావతి, (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి మంగళవారం కలిశారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానించారు. ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రికతో పాటు శ్రీవేంకటేశ్వరస్వామి వారి శేషవస్త్రం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ నెల 18 నుంచి 26 వరకు 9 రోజుల పాటు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.


## మేఘా ఇంజనీరింగ్ సంస్థకు పీవీ రమేశ్ రాజీనామా



హైదరాబాద్, (విజయభాను న్యూస్) : మేఘా ఇంజనీరింగ్ సంస్థ బాధ్యతల నుంచి విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ తప్పుకొన్నారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఆ సంస్థ ఎండీ కృష్ణారెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ తీరుపై పీవీ రమేశ్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. మరోవైపు మేఘా సంస్థ తనను రాజీనామా చేయాలని కోరినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తరువాయి 2లో..

### చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌ను తిరస్కరించిన

## ఏసీబీ కోర్టు




విజయవాడ, (విజయభాను న్యూస్) : టిడిపి అధినేత చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది. చంద్రబాబు తరఫు న్యాయవాదులు దాఖలు చేసిన హౌస్ కస్టడీ పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. పిటిషన్‌పై సోమవారం, మంగళవారం సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దఅష్టికి తీసుకెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్ర కేంద్రకారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల.. చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని కోరారు.

చంద్రబాబు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని కోర్టు దఅష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారని, చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే తరువాయి 2లో..



రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ,అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి దేశంలోని అన్ని రాష్ట్రాల జైళ్ల అధిపతుల 8వ జాతీయ సమావేశంలో గవర్నర్ మరియు రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు.



జైళ్ల అధిపతులతో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత గ్రూప్ ఫొటో. ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ఐజిలు, డిఐజి లు, పోలీసు సూపరింటెండెంట్ లు, పాల్గొన్నారు.

## 'దేశద్రోహం'పై పిటిషన్లను రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ : బ్రిటీష్ కాలం నాటి చట్టమైన దేశద్రోహం (ఐపిసి 124ఏ సెక్షన్) రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులను విచారిస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షా స్మృతి (ఐపిసి) స్థానంలో కొత్త చట్టాన్ని భర్తీ చేస్తున్నప్పటికీ... 124ఏ సెక్షన్ కింద పలు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్న వాస్తవాన్ని మార్చబోదని ధర్మాసనం తరువాయి 2లో..



## చంద్రబాబు భద్రతపై భయంగా ఉంది: భువనేశ్వరి ఆవేదన



రాజమండ్రి, (విజయభాను న్యూస్) : స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ అక్రమ కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడితో ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కొడుకు లోకేష్, కోడలు బ్రహ్మణి ములాఖత్ అయ్యారు. దాదాపు 40 నిమిషాలపాటు మాట్లాడారు. అనంతరం జైలు నుంచి బయటకొచ్చాక భువనేశ్వరి మీడియాతో మాట్లాడారు.

చంద్రబాబు సెక్యూరిటీ గురించి నాకు భయం రాజమండ్రి జైలులో చంద్రబాబు సెక్యూరిటీ గురించే తన భయమని తరువాయి 2లో..

# దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి

### నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్.సుబ్రమణ్యం




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** దేశంలో శరవేగంతో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ జిల్లా ఒకటని నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్.సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక వి.ఎం.ఆర్.డి.ఎ., కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ సమావేశాంలో జి.వి.ఎం.సి., వి.ఎం.ఆర్.డి.ఎ., పరిశ్రమల శాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ ఫైలెట్ సిటీలుగా ముంబాయి, సూరత్, విశాఖపట్నం మరియు వారణాసిలను గుర్తించడం జరిగిందన్నారు. విశాఖ జిల్లాలో ప్రకృతి పరంగా సహజవనరులతో పాటు రైల్వే కనెక్టవిటీ, పోర్టు కనెక్టవిటీలతో పాటు రాబోయే రోజులలో అంతర్జాతీయ విమానాశయం కూడా విశాఖ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విజన్ ఫర్ ఆంధ్రప్రదేశ్, సిటీ అభివృద్ధి కోసం ఆర్ధికప్రణాళికలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జి.వి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ సాయి కాంత్ వర్మ విశాఖ జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై ఫవర్ ఫాయింట్ ప్రజంటేషన్ గావించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కోస్టల్ సిటీ, సర్వీసు సెక్టర్, టూరిజం, సిటీ ప్లానింగ్, యూసీడి, ఎడ్యుకేషన్, పబ్లిక్ హెల్త్, ఈ గవర్నెన్స్ తదితర అంశాలపై సాధించిన ప్రగతి గురించి వివరించారు. అదే విధంగా నిధుల రాబడి, ఖర్చులు గురించి వివరించారు. బి.ఆర్.టి.ఎస్ నెట్ వర్క్ విశాఖ నగర వ్యాప్తంగా మంచినీటి సరఫరా యు జి డి వ్యవస్థ ఏర్పాట్ల పై నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్.సుబ్రమణ్యం కు వివరించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుద్వారా బీచ్ రోడ్డులో శోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విదంగా జిల్లాలో పరిశ్రమల గురించి తెలియజేస్తూ స్టీల్ ప్లాంట్, కోరమండల్, బి.హెచ్.పి.వి., హెచ్ .పి.సి.ఎల్, వంటి పరిశ్రమల గురించి వివరించారు. జిల్లాలో విద్యకు సంబందించి ఉన్న యూనివర్సిటీలు, నేషనల్ లా స్కూల్, మెడికల్ కాలేజీలు గురించి వివరించారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ యం .అంగముత్తు మాట్లాడుతూ జిల్లాలో ఎగుమతులు, దిగుమతులు పరంగా పక్క జిల్లాలైన ఒరిస్సా, తెలంగాణ, కర్ణాటకలో కొంత భాగం ఇక్కడ నుండే జరుగుతుందన్నారు. కార్గో రవాణా ఎక్కువగా చేస్తామని, జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఐ.ఐ.సి., మేనేజింగ్ డైరక్టర్ ప్రవీణ్ కుమార్, విజయవాడ నుండి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యులు పార్ధ సారధి, జి.వి.ఎం .సి., వి.ఎం .ఆర్.డి.ఎ., పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సి.హెచ్. గణపతి, టూరిజం ఆర్ డి శ్రీనివాసరావు, సి.పి.ఓ., శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# నీతి అయోగ్ సీఈఓ కు ఘన స్వాగతం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నీతి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రమణ్యం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## సౌత్ ఇండియా ఐకానిక్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న వాండ్రసి సతీష్..



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌతిండియా ఐకానిక్ అవార్డ్స్ లో భాగంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తగరపువలస సాయి రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ ,భీమిలి నియోజకవర్గ టీచర్స్ ,లెక్చరర్లు యూనియన్ అధ్యక్షులు వాండ్రసి సతీష్ అన్నారు. ఈ అవార్డ్ ను గుంటూరు లో నెక్స్టజెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లోఎంఐఎ గిరిబాబు,కలెక్టర్ లక్మి కాంత్ , నిర్వహకులు అనిల్ చేతుల మీదుగా అవార్డ్ ను అందు కున్నట్లు చెప్పారు.

అంతేకాకుండా సామజిక రంగంలో సేవలు అందిం చినందుకు కెబిఆర్ ఫౌండేషన్ యువ సేవశ్రీ అవార్డ్ ప్రదానం చేశారనీ తెలిపారు. ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధా క్రిష్ణన్ జాతీయ అవార్డ్ ను కూడా అందించారనీ అన్నారు. కోవిడ్ లో చేసిన సేవలు కి గాని మన భీమిలి అవార్డ్ ని ప్రధానం చేశారనీ అన్నారు. సాయి రవీంద్ర స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుడు గా సన్మాన పత్రం ,జ్ఞాపీక అందుకున్నట్లు చెప్పారు. వుయ్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ఉత్తమ టీచర్ అవార్డును అందించారనీ చెప్పారు.

# దేశంలో తెలుగువారి ఆత్మగౌరవం తలదించుకుంది

- అవినీతి కేసులు అడ్డంగా బుక్కై జైలు పాలైన మాజీ సీఎం చంద్రబాబు
- టిడిపి హయంలో క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించారు
- స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ



ద్వారకానగర్ (విజయభాను న్యూస్): దేశంలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని తలదించుకునేలా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతి కేసులో అరెస్టు అయ్యారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ ఎద్దేవా చేశారు. మంగళవారం

లలితనగర్ లోని కార్పొరేషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ అదే ఆత్మగౌరవాన్ని భారత దేశంలో మిగతా రాష్ట్రాలు వద్ద తెలుగు ప్రజలు తలదించుకునే విధంగా 371 కోట్ల రూపాయలఅక్రమ సంపాదన కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లి ఈ రాష్ట్ర ప్రజలందరి పరువు తీయడం సిగ్గుచేటు అని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఇంతవరకు ఏ మాజీ ముఖ్యమంత్రి కూడా జైలుకు వెళ్లిన సందర్భం లేదని అలాంటిది 14 సంవత్సరముల ఈ మాజీ ముఖ్యమంత్రి కి 14 రోజుల రిమాండ్ ఏసీబీ కోర్టు విధించడం అంటే చంద్రబాబు రాజకీయంగా సమాధి అయినట్లే అని తెలియజేశారు.దివంగత నందమూరి తారక రామారావు దగ్గర వెన్నుపోటుతో టీడీపీ ను బలవంతంగా లాక్కొని ఎల్లో మీడియా ముసుగులో ఈ రాష్ట్ర ప్రజలందరినీ తన దగ్గర ఉన్న దుష్టయంతో దుష్ట చతుష్టయం సహకారంతో ప్రజలందరినీ తనలాంటి నీతిమంతుడు లేడని ఇంతవరకు మభ్యపెట్టడం జరిగిందని, కానీ ఈరోజు చంద్రబాబు నాయుడు చేసిన అవినీతి అక్రమాలు కేంద్ర సంస్థలు మరియు జీఎస్టీ కార్యాలయం బయట పెట్టడంతో చంద్రబాబు అవినీతి ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందని తెలియజేశారు.18 నెలలుగా జరుగుతున్న ఈ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు సంబంధించిన కేసులో ఇప్పటివరకు చంద్రబాబు నాయుడుతో సహా ఎనిమిది మందిని అరెస్టు చేయడం జరిగిందని, ఇదంతా రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా జరిగిన వ్యవహారమని తెలియజేశారు. 371 కోట్ల రూపాయల ప్రజాధనాన్నిను చంద్రబాబు నాయుడు ఆయన వందిమాగదులు తమ సొంత ఖాతాలకు మళ్లించుకోవడంతో చంద్రబాబు నాయుడు అడ్డంగా దొరికిపోయారు. 2014వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను నాలుగు సంవత్సరముల తొమ్మిది నెలలు నియమించకుండా ఎలక్షన్ కి మూడు నెలలు ముందు బోర్డు లేకుండా చైర్మన్ ని నియమించారని, ఆ విధంగా క్రైస్తవులందరినీ వారి సంక్షేమాన్ని విస్మరించారని, కానీ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ను మాత్రం ఆగమేఘాలమీద ఏర్పాటు చేసి దానికి తమ వందిమాగదులను అధికారులుగా నియమించి సీమెన్స్ కంపెనీతో డిజైన్ టెక్ అనే సంస్థను ఏర్పాటు చేసిఒప్పందం కుదుర్చుకొని, డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసి, తమ సొంత ఖాతాల్లోకి నిధులను చంద్రబాబు నాయుడు ఆయన మనుషులు మళ్లించడం జరిగింది. అలాగే నాలుగున్నర సంవత్సరాలు అత్యధికంగా ఉన్న మైనారిటీలను విస్మరించి మైనార్టీ శాఖ కే మంత్రిని నియమించకుండా నంద్యాల ఉప ఎన్నికల సందర్భంలో మైనారిటీల ఓట్ల కోసం మైనార్టీ వెల్ఫేర్ మంత్రిని నియమించడం జరిగింది. ఇప్పటికే 23 కేసుల్లో వ్యవస్థలను మేనేజ్ చేసుకుని స్టేలు తెచ్చుకున్న చంద్రబాబు నాయుడుకి ఇది ఆరంభం మాత్రమేనని రాబోయే రోజుల్లో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అమరావతి భూములు, అమరావతి నిర్మాణాల విషయంలో అక్రమాలు, ఏపీఫైబర్ నెట్ లో జరిగిన అక్రమాలు ఈఎస్ఐ స్కాం ఓటుకు నోటు స్కాము లో జీవితకాలం జైల్లో ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. అందువల్లే బందు విఫలమైందని రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు నెత్తి నోరు బాదుకున్న ఆయన మొర ఏ ఒక్క నాయకుడు కూడా ఆలకించలేదని ఇక పురందేశ్వరి గారు పేరుకు భాజపా ఏపీ అధ్యక్షురాలు అయినా ఆవిడకి సిద్ధాంతాల కంటే బావగారి సంక్షేమమే ముఖ్యం అని తెలుస్తుంది. అన్ని ఆధారాలు ప్రైమ్ ఆఫ్ ఎస్సీ సాక్షాధారాలు ఉన్నాయి కాబట్టే కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది అని తెలియజేశారు చంద్రబాబు రిమాండ్ అన్నది స్వయం ప్రతిపత్తి గల న్యాయస్థానాలకు సంబంధించిన విషయమనిదీన్ని రాజకీయ అంశంగా చూపించి ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి మీద బురద జల్లాలని ఒక వర్గం ఎల్లో మీడియా ప్రయత్నిస్తున్నదని, కానీ చంద్రబాబు నాయుడు మీద ప్రజల్లో నమ్మకం విశ్వాసం పోవడం వల్ల ప్రజలు ఎవరూ దీన్ని నమ్మడం లేదని తెలియచేశారు జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజలందరూ ఎంతో నమ్మకంతో విశ్వాసంతో ఉన్నారని రేపు రాబోయే రోజుల్లో మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గెలిపిస్తారని తెలియజేశారు.

# నిరసన తెలియజేసిన టిడిపి శ్రేణులు అరెస్ట్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శాంతియుతంగా పాదయాత్ర మొదలుపెట్టగానే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ బ్యారెక్స్ తరలించారు.అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాంతంలో క్రింద నేలపైన కూర్చోబెట్టారని టీడీపీ నాయకులు తెలియజేశారు.అరెస్టు అయిన వారిలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రి ఉన్నప్పటికీ కూడా కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా వేయకుండా నగర పోలీసులు అవమానించారని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, శాసనసభ మాజీ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ మాజీ సభ్యులు గండి బాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, పొడుగు కుమార్, ముల్లేటి కుమార్ స్వామి ఉన్నారు

# మదర్ థెరిసా సొసైటీ ప్రశంస పత్రాలు

### ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి, కోవిడ్ రెండు సంవత్సరాలలో ఉత్తమ వైద్య సేవలను అందించిన లుంగపర్తి పీహెచ్సీ పరిధిలోని వైద్య సిబ్బందికి విశాఖపట్నం కి చెందిన మదర్ థెరిసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను ఎంపీపీ శెట్టి నీలవేణి చేతుల మీదుగా అందజేశారు. లొంగపర్తి పీహెచ్సీ ఆవరణలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దివ్య డాక్టర్ మంజు భార్గవి లతో పాటు పిహెచ్ సి పరిధిలోని సిబ్బంది అందరికీ మేమంటోళ్లను అవార్డులను ప్రశంసా పత్రాలను అందజేశారు.

క్లిష్ట పరిస్థితుల్లో ఏజెన్సీలోని మారుమూల గ్రామాల్లో సైతం ఉత్తమ వైద్య సేవలను అందించడంతో మదర్ థెరిసా సొసైటీ తరఫున వీటిని ప్రోత్సాహంగా అందిస్తున్నామని జిల్లా స్థాయి అవార్డులను త్వరలో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సొసైటీ ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి ఎంపీహెచ్ఈఓ సంజీవరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీను పాల్గొన్నారు.

అంతకుముందు లుంగపర్తి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ శెట్టి నీలవేణి సందర్శించారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో నెలకొన్నటువంటి సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నాడు-నేడు పథకంలో కోటి రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతుందని పనులను వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చి వసతి సమస్యను పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచిన పటాసి ప్రసాద్ , ఉపాధ్యాయ సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### సర్పంచ్ లాలం లక్ష్మి పైడికొండ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గర్భిణీలు , బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పోషక విలువలన్న వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్నారని సర్పంచ్ లాలం లక్ష్మీ పైడికొండ అన్నారు . పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం మండలంలో భోగాపురం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలను సర్పంచ్ చేతుల మీదుగా అందించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు బాలింతలు మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ , గర్భిణీలు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు .

# చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌ను తిరస్కరించిన ఏసీబీ కోర్టు

ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్ రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతం నవలాఖ కేసును ఉదహరించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించారు.

## మేఘా ఇంజినీరింగ్ సంస్థకు పీవీ రమేశ్ రాజీనామా

ఆయన తప్పుబట్టారు. తనను రాజీనామా చేయాలని ఎవరూ కోరలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విటర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు.

“ఆ దేవుడే దిగివచ్చి చెప్పినా తప్పు చేయను.. ఒత్తిళ్లకు లొంగను. నా జీవితం మొత్తం ప్రజాసేవ కోసమే పనిచేశా. నిరంతరాయంగా.. నిస్సందేహంగా ప్రజాసేవ చేశా. జీవితంలో ఏ క్షణంలోనూ ఒత్తిళ్లకూ తలొగ్గలేదు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యాపార ఒత్తిళ్లకు అతీతంగా పనిచేశా. విస్తృత ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలన్నదే నా మనస్సాక్షి. దానికి విరుద్ధంగా ఆ దేవుడు కూడా నన్ను ప్రభావితం చేయలేడు” అని పీవీ రమేశ్ పేర్కొన్నారు.

## ‘దేశద్రోహం’పై పిటిషన్లను రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసిన సుప్రీం

స్పష్టం చేసింది. ప్రస్తుతం శిక్షాస్మృతి నిబంధనల్లో మార్పులు చేర్పులు చేపడుతున్నందున ఈ పిటిషన్‌లను విస్తృత ధర్మాసనానికి సిఫార్సు చేయడాన్ని వాయిదా వేయాలన్న కేంద్రం అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

సెక్షన్ 124ఎ ఐపిసిలో ఓ భాగం. ఈ సెక్షన్ కింద ఎలాంటి కేసులూ నమోదు చేయొద్దని, బ్రిటీష్ కాలం నాటి ఈ చట్టాన్ని సమీక్షించాలని గతేడాది మేలో సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దేశద్రోహ చట్టాన్ని పున: పరిశీలించడానికి సుప్రీంకోర్టు ప్రభుత్వానికి సమయం కూడా ఇచ్చింది. భారతీయ న్యాయ సంహిత బిల్లులో సెక్షన్ 124 ఎ లేనప్పటికీ.. సెక్షన్ 150 ఉంది. కొత్త బిల్లులోని ఈ ప్రతిపాదిత నిబంధన ‘దేశద్రోహి’ అనే పదాన్ని వినియోగించకుండా అడ్డుకున్నప్పటికీ.. ఈ నేరాన్ని ‘భారత సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు ప్రమాదం’ అని వివరిస్తుంది.

## చంద్రబాబు భద్రతపై భయంగా ఉంది: భువనేశ్వరి ఆవేదన

నారా భువనేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు సరైన వసతులు లేవని, చన్నీళ్లతోనే స్నానం చేయాల్సి వస్తోందని వాపోయారు. పొద్దున్నుంచి రాత్రి వరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించే చంద్రబాబు మాట్లాడేవారని, దేశంలో ఏపీ నెంబర్1గా ఉండాలని కోరుకునేవారని అన్నారు. రాష్ట్రం కోసం ఆయన జీవితాన్ని ధారపోశారన్నారు. ఎప్పుడైనా కుటుంబం గురించి మాట్లాడాలన్నా తనకు ప్రజలే ముఖ్యమని చెప్పేవారని భువనేశ్వరి అన్నారు.

ప్రజలకు, టీడీపీ కేడర్‌కు ఒకటే చెబుతున్నా...

“ ప్రజలకు, టీడీపీ కేడర్‌కు ఒకటే చెబుతున్నా.. తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు గారు నిర్మించారు. అది ఎక్కడికీ వెళ్లదు. ఈ కుటుంబం ఎప్పుడూ ప్రజల కోసం, కేడర్ కోసం పోరాడి నిలుస్తుంది. అది మా కుటుంబం తరపు నుంచి నేను హామీ ఇస్తున్నా” అని భువనేశ్వరి అన్నారు. తనకు ప్రజలే ముఖ్యమని చంద్రబాబు ఎప్పుడూ చెప్పేవారని, ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించారని అన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమ కేసులో అరెస్ట్ చేశారని భావోద్వేగానికి గురయ్యారు. తమ కుటుంబానికి ఇది చాలా కష్టకాలమని వ్యాఖ్యానించారు. ఏపీని నంబర్ 1గా నిలబెట్టాలని చంద్రబాబు తన జీవితాన్ని ధారపోశారని వ్యాఖ్యానించారు. ములాఖత్‌లోనూ ఆయన ప్రజల గురించే మాట్లాడారని చెప్పారు.

ప్రజలను ఒకటే కోరుతున్నా....

“ ప్రజలందరినీ ఒకటే కోరుతున్నాను.. మీ స్వేచ్ఛ కోసం, మీ హక్కు కోసం పోరాడే మనిషిని ఈ విధంగా తీసుకెళ్లి.. ఏమీ లేని కేసులో పెట్టడంపై అందరూ ఆలోచించాలి. అందరూ బయటకొచ్చి మీ హక్కు కోసం మీరు పోరాడాలి. ఆయనకు సహకరించాలి” అని పిలుపునిచ్చారు. జైలు నుంచి బయటకొస్తుంటే తనలో ఒక భాగం అక్కడ వదిలేసి వచ్చినట్టు అనిపించిందని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతుండగా పక్కనే నారా లోకేష్, నారా బ్రాహ్మణి అక్కడ ఉన్నారు.

### ఇండియా బుక్ అఫ్ రికార్డులో తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, బ్రెయిన్ ఒ విజన్ సొల్యూషన్స్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా లెవెల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆన్ క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మీద జరిగిన వర్కషాప్ లో చెరుకుపల్లి అవంతి ఇంజనీరింగ్ కాలేజీ జాతీయ స్థాయి ఇండియా బుక్ అఫ్ రికార్డులో స్థానం సంపాదించుకుందనీ అవంతి కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ను ఎఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డా. బుద్ధా చంద్రశేఖర్ ఈనెల 25 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సదస్సు లో సుమారు 400 కాలేజీలు నుండి 28,000 మంది పాల్గొన్నారనీ చెప్పారు. కంప్యూటర్ సైన్స్ (డేటా సైన్స్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ ) విభాగానికి చెందిన పి. శ్రీలక్ష్మి ని, డా. గండి సత్యనారాయణ ని, డి. కిరణ్ కుమార్, స్వాతి లను ఆధ్యాపక బృందం ను అవంతి కళాశాల యాజమాన్యం,ప్రిన్సిపాల్ డా.బి మురళీకృష్ణ,డైరెక్టర్ డా.ఆకుల చంద్రశేఖర్ ప్రశంసించారు.

# అధ్యాపకులకు సహనమే అతిపెద్ద ఆయుధం

## ఏయూలో ప్రారంభమైన ఐడిఆర్‌సి తరగతులు




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** యువతను తీర్చిదిద్దడంలో అధ్యాపకునిని సహనమే అతిపెద్ద ఆయుధంగా నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. మంగళవారం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న పర్యావరణ శాస్త్రంపై పునశ్చరణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య సమత మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న నూతన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. సృజనాత్మకత, సహనం, కమ్యూనికేషన్ స్కిల్స్, కాల నిర్వహణ, కాలానుగుణంగా మార్పులను ఆకలింపు చేసుకోవడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. పర్యావరణ మార్పులు పెను సవాళ్లను విసురుతున్నాయన్నారు. ఊహించని విధంగా వరదలు రావడం,ప్రత్యామ్నాయ ఇంధనాలను అణ్వేషించడం ఎంతో అవసరమన్నారు. వాయు కాలుష్యం కారణంగా లక్షలాదిమంది ప్రతీ సంవత్సరం మృత్యువాత పడటం జరుగుతోందన్నారు. అనేక పర్యావరణ సంబంధ సమస్యలకు పరిష్కారాలను చూపే దిశగా ఆచార్యులు కృషి చేయాలన్నిరు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య టి.వెంకట కృష్ణ మాట్లాడుతూ విభిన్న జీవులతో సమన్వయం చేసుకుంటూ సాగడం మానవ జీవన విధానమన్నారు.

వైవిధ్య అంశాలు, శాస్త్రాల సమ్మేళనంగా పర్యావరణ శాస్త్రం నిలుస్తుందన్నారు. సహజ వనరుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరరక్షణ, పర్యావరణ మార్పులపై అవగాహన, విపత్తులు, వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఇ.ఉదయ భాస్కర రెడ్డి, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# డెల్లాయిట్‌కు 43 మంది గీతం విద్యార్థుల ఎంపిక

## నూతన విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ప్రాంగణ నియామకాలు



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ఆఖరి ఏడాది లోకి ప్రవేసించిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ప్రారంభం అయ్యాయి. గత రెండు రోజులుగా ప్రముఖ కంపెనీ డెల్లాయిట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 43 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల మంగళవారం వెల్లడించారు. విద్యార్థులను ఆన్‌లైన పరీక్ష, గ్రూఫ్ డిష్కసన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్.రౌండ్ ద్వారా సంస్థ ఎంపిక చేసుకుందన్నారు. డెల్లాయిట్ కంపెనీలో సిస్టమ్ ఇంజనీర్, బిజినెస్ సొల్యూషన్ ఎనలిస్ట్, క్వాలిటీ ఇంజనీర్ మరియు ఆటోమేషన్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఈ ఎంపిక జరిగిందని డిప్యూటీ డైరక్టర్ ప్రవీణ్ సైవాల్ తెలిపారు. ఎంపికైన గీతం విద్యార్థులకు ఏడాదికి రూ. 7.6 లక్షల వార్షిక వేతనం లభించనున్నదని ఆయన పేర్కొన్నారు. ఆఖరి ఏడాది ఇంజనీరింగ్ తరగతలకు హాజరవుతున్న విద్యార్థులకు ఇంటి నుంచే ఈ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యేలా శిక్షణ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. మరికొన్ని సంస్థలు గీతం విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ప్రాంగణ నియామకాలు ఈ నెలలో జరపడానికి ఆసక్తి కనబరిచాయని ఆయన పేర్కొన్నారు. డెల్లాయిట్ వంటి అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు సాధించడానికి గీతం జిసిజిసి ద్వారా ఇచ్చిన శిక్షణ, వ్యక్తిత్వ వికాస తరగతులు, సాంకేతిక సదస్సులు, నమూనా ఇంటర్వ్యూలు, హ్యాక్‌థాన్ పోటీలు ఉపయోగపడ్డాయని విద్యార్థులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులును గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం అభినందించారు.

# యాదవులు నాకు బంధువులతో సమానము

## - అల్లంపల్లి రాజబాబు



మధురవాడ (విజయభాను న్యూస్) : యాదవులు నాకు బంధువులతో సమానమని కావాలనే కొంత మంది నాపై దృష్ప్రచారం చేస్తున్నారని వైస్సార్సీపీ ఎస్.సి విభాగం జోనల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు ఆరోపించారు. మంగళవారం ఎండాడ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రొండు రోజుల క్రితం మత్స్యకార గ్రామం వాసవానిపాలెంలో ఆలయ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమానికి ఎంపీ ఎం.వి.వి తో కలిసి హాజరైయ్యానని, అది ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న మత్స్యకార గ్రామమని ఈస్ట్ లోనే అత్యంత కీలక ప్రాంతంగా ముద్ర పడి ఉందని. అక్కడ ప్రజలు మాటిస్తే కట్టుబడి ఉంటారు కనుక వారిని 2024లో వైసీపీ తరుపున పోటీ చేయనున్న ఎం.వి.వి కి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందని అంతేగాని ఎక్కడ యాదవులను తక్కువ చేసి మాట్లాడలేదని స్పష్టం చేశారు. కావాలనే కొంతమంది తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని 1989 నుంచి తాను క్రేయాశీలక రాజకీయాల్లో ఉన్నానని, ఆరిలోవ ప్రాంతం నుంచి వైసీపీ తరపున అన్ని ఎన్నికల్లో పని చేశానని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలను కలుపుకొని వెళ్లే ఏకైక పార్టీ వైసిపి అని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, నాయకులు తదితరులు పాల్గున్నారు.

# సేవ చేయాలనే భావన అందరిలోనూ ఉండాలి

## భద్రకాళీ పీఠాదీశ్వరి సింధూ మాతాజీ

## ఘనంగా గమ్యం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



విశాఖపట్నం : సేవ చేయాలనే భావన ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని భద్రకాళీ పీఠాదీశ్వరి సింధూ మాతాజీ అభిప్రాయపడ్డారు. అలాంటి వారిని సమాజం కూడా గౌరవిస్తుందన్నారు. ఎంవీపీకాలనీలో మంగళవారం ఆమె 'గమ్యం చారిటబుల్ ట్రస్టు'ను ప్రారంభించారు. అనంతరం ఆ ట్రస్టు ఫౌండర్ సత్యలక్ష్మితో కలసి ఆమె మాట్లాడారు. సత్య లక్ష్మి ఇప్పటికే ఎంతో మంది పేదలు, ఒంటరి మహిళలు, విద్యార్థులకు అండగా ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం మాజీ ప్రొఫెసర్ దాసరి ప్రభాకర్, సామాజిక వేత్త గొంప కిషోర్ కుమార్, క్రికెట్ కోచ్ సీరపు చంద్రశేఖర్ రెడ్డి, ఏపీ కళింగ కార్పొరేషన్ డ్కెరెక్టర్ పద్మావతి బలివాడ తదితరుల్ని మాతాజీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గమ్యం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్యలక్ష్మి మాట్లాడుతూ ఆధ్యాత్మిక, కళారంగాల్లో విశిష్ట సేవలందించానని, సేవల్ని మరింతగా విస్తృతం చేసేందుకే ఈ ట్రస్టును ప్రారంభించామన్నారు. చేయి చేయి కలుపుదాం.. చేయూతనిద్దాం..అనే నినాదంతో ట్రస్టు పనిచేస్తుందన్నారు. ఈ సంస్థ అన్ని స్వచ్ఛంద సంస్థల కంటే మకుటాయమానంగా నిలపగలననే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో మహిళలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. గమ్యం చారిటబుల్ ట్రస్ట్ తన లక్ష్యాన్ని త్వరగా సాధించాలని కోరుకుంటున్నాని అన్నారు కార్యక్రమంలో కుమార్, మోనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రా 5వ జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆశ్రా 5 వ జాతీయ సదస్సుసందర్భంగా నవంబర్ 18 న న్యూ ఢిల్లీ లో భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు సుప్రీం కోర్టు న్యాయ వాధి ఆశ్ర ఫౌండర్ హబీబ్ సుల్తాన్ అలి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా వినియోగ దారుల కమిషన్ నందు వినయోగదారుల ప్రెసిడెంట్ అయినటువంటి తనూజ రెడ్డి మరియు జీ. వేంకటేశ్వరి చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ్రా లాంటి సంస్థలు చేస్తున్న ఈ కార్యక్రమాలు వలన, ప్రతి ఒక్క వినియోగదారునికి తమ హక్కుల పైన పూర్తి అవగాహన కలిగి మోసాలు నుండి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. వేంకటేశ్వరి మాట్లాడుతూ చట్ట పరమైన అంశాలను ప్రజలకు మరింత అవగాహన తెలిపేలా చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో ఫోరమ్ 2 సభ్యులు కె. రమణబాబు, పీ.విజయదుర్గ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ద్వారా మంచి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రా అంతర్జాతీయ అధ్యక్షులు పీ.రతన్ రాజు, జాతీయ లీగల్ సెల్ నరసింగ్ రావు, ఆశ్రా రాష్ట్ర ఇంచార్జి టీ శత్రుఘ్నుడు, న్యాయవాదులు బీ కవిత, శ్యామల దేవి, ఆశ్రా సభ్యులు మూర్తి, ప్రదీప్, సోమరాజు మరియు ఆశ్రా ఆంధ్ర ప్రదేశ్ అవేర్నెస్ హెడ్ వీరుమామ పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో ఆడారి కిషోర్‌కుమార్ అరెస్ట్

## - విశాఖ విమానాశ్రయం రన్ వే పై పడుకుని నిరసన




మద్రిపాలెం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసన గా సేవ్ డెమోక్రసీ నినాదం చేస్తూ విశాఖ విమానాశ్రయం రన్ వే పై పడుకుని తెలుగుదేశం యువ నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ నిరసన తెలిజేశారు.

రాష్ట్ర గవర్నర్ కలుగ చేసుకుని న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.తెలుగుదేశం యువ నాయకులు, ఆడారి కిషోర్ కుమార్ నూ విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మిషన్ కర్షక దేవోభవ అవగాహన సదస్సులు ముగించుకుని హైదరాబాద్ నుంచి మంగళవారం సాయంత్రం ఇండిగో విమానంలో విశాఖ వచ్చారు.అదే సమయంలో గవర్నర్ నజీర్ విశాఖ పర్యటన ముగించుకుని విజయవాడ వెళ్లేందుకు విమానాశ్రయానికి వస్తున్నారు.

ఈ క్రమంలోనే. కిషోర్ కుమార్ సేవ్ డెమోక్రసీ అని నినాదాలు చేశారు. ఒక్కసారిగా జరిగిన ఈ సంఘటన కు పోలీసులు వెంటనే కిషోర్ కుమార్ నూ అదుపులోకి తీసుకుని విమానాశ్రయం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బాబు కోసం తమ్ముళ్ల ప్రత్యేక పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని, లోకేష్ కు మనోదైర్యన్ని కల్పించాలని జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పరిధి పీఎంపాలెంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం తప్ప వేరేవాటి గురించి ఎప్పుడూ ఆలోచించే వ్యక్తి కాదనీ, ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిందని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్, 6వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, వార్డ్ మహిళా అధ్యక్షురాలు పెంటకోట బబ్బేలు, అబ్దుల్ భాష, పోతిన రాజ, కృష్ణ, బాబ్జి శంకర్, బలరాం, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా గణపతి నవరాత్రులు నిర్వహిద్దాం

## - ఎకో వైజాగ్ ను జయప్రదం చేద్దాం,మిషన్ లైఫ్ ను విజయవంతంగా ఆచరిద్దాం

## - విషతుల్య రసాయనాలు,బార లోహాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను తరిమికొడదాం




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): పర్యావరణ హితంగా గణపతి నవరాత్రులు నిర్వహిద్దామని ఎస్వివిపి డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రీన్ క్లైమేట్ టీం నేతృత్వంలో ఎకో వైజాగ్ ను విజయవంతం చేసేందుకు ఎస్వివిపి డిగ్రీ కాలేజ్, ఉషోదయ ప్రాథమిక పాఠశాలలో మట్టితో గణపతి విగ్రహం తయారు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎకో వైజాగ్ ను జయప్రదం చేద్దాం,మిషన్ లైఫ్ ను విజయవంతంగా ఆచరిద్దాం అన్నారు. విషతుల్య రసాయనాలు, బార లోహాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను తరిమికొడదామని పిలుపు నిచ్చారు. విద్యార్థుల చేత మట్టి గణపతి ప్రతి మలు తయారు చేయించడం మహత్తరమైన కార్యక్రమన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే కాక వారి కుటుంబీకులకు మిత్రులకు కూడా అవగా హన కల్పించడానికి ఉపకరి స్తుందన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ తాము విద్యార్థులకు పర్యావరణ అంశాల మీద నిరంతరంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ప్రతి విద్యార్థి పర్యావరణ అంశాల మీద అవగా హన కలిగి ఉంటే ఈతరం భవిష్యత్తు తరాలు ఆరోగ్యకరంగా జీవించగలరని పేర్కొన్నారు. విశాఖపట్నం ఎకో వైజాగ్ ను విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఉషోదయ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయని శాయిలక్ష్మి మట్టి ప్రతిమలు తయారు చేసిన అనంతరం ఆమె ఈ కార్యక్రమంలో మాట్లాడారు.నక్కవాని పాలెం, మద్దిలపాలెం ప్రాథమిక పాఠశాలలో,ఎన్ ఎం యు ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేసిన అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడారు.

# విజయభాను సంపాదకీయం

## 'మనం విజయం కోసం పెట్టే ఖర్చు...

'మనం విజయం కోసం పెట్టే ఖర్చు...ఆ విజయంకన్నా ఎక్కువే' అంటారు. 'ఈ లోకంలో మంచీ, చెడూ అనేది ఏదీ లేదు. మన ఆలోచనలే వాటిని అలా కనిపించేట్టు చేస్తాయి' అంటాడు షేక్స్పియర్. 'ఒక వ్యక్తి మనసులో ఎటువంటి ఆలోచనలైతే వుంటాయో...అతను అలాగే రూపొందుతాడు' అంటాడో రచయిత. 'ఆలోచనలే ఈ ప్రపంచాన్ని పాలిస్తాయని గొప్ప మనీషి అయినవాడు గ్రహిస్తాడు' అంటాడు 'పారడైజ్ లాస్ట్' అనే మహాకావ్యంలో మిల్టన్. ప్రేరణ, ప్రోత్సాహం, వ్యక్తిగత ఎదుగుదలకు అవసరం. ప్రోత్సాహం...అనేది ఎదురుదెబ్బలను అధిగమించడానికి, నిరుత్సాహం నుంచి బయటపడటానికి ఒక భరోసానిస్తుంది. ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే...ఈ ప్రపంచంలో సాధించలేనిదంటూ ఏదీ వుండదు. ఇది వ్యక్తిగత, సామూహిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. 'అడుగుల్లాంటివే ప్రగతిశీలి ఆలోచనలు/ అవరోధాలెదురయితే అవి అక్కడే ఆగిపోవు/ పురోగమనమే వాటి నిరంతశీలం/ ప్రలోభాలను కాళ్ల మునివేళ్లతో పక్కకు తోసి/ ముందుకు సాగే నిశ్చల చిత్తవృత్తి ఆ అడుగులది' అంటారు సినారె. మనం ఇతరులను ప్రోత్సహించినప్పుడు సవాళ్లను ఎదుర్కోడానికి, లక్ష్యాలను సాధించడానికి, అడ్డంకులను అధిగమించడానికి ఆ ప్రోత్సాహం వారికి శక్తినిస్తుంది. ప్రోత్సాహం అనేది కేవలం ఒక పదం కాదు... ఇది వ్యక్తిలోని ధైర్యాన్ని, దృఢనిశ్చయాన్ని రగిలించే శక్తి. ఆ ప్రోత్సాహ శక్తి అడుగడుగునా వెన్నంటే వుంటుంది. మునుముందుకు నడుపుతుంది.

కాలంతోపాటు కొత్త ఆలోచనలు చిగురిస్తూనే వుంటాయి. ఆ ఆలోచనలకు సరైన ప్రోత్సాహం లభిస్తే... ఆ ఆచరణ అప్పుడే విచ్చుకున్న తొలిపొద్దులా మనోహరంగా వుంటుంది. ఆచరణకు, పురోగమనానికి ప్రోత్సాహం కీలకం. విజయానికి కావాల్సింది... పది శాతం ప్రేరణ, తొంభై శాతం కఠోర శ్రమ' అంటాడు థామస్ అల్వా ఎడిసన్. ఒక కుర్రాడికి ఫుట్‌బాల్ అంటే చచ్చేంత ఇష్టం. హైస్కూలుకి వచ్చీరాగానే ఫుట్‌బాల్ టీంలో చేరాలని తెగ ఉబలాటపడిపోయేవాడు. అయితే, ఆ కుర్రాడు పీలగా, పొట్టిగా ఉండటంతో ఎవరూ అతడ్ని పట్టించుకోలేదు. కానీ, ఆ కుర్రాడి తండ్రి అతని వెన్నంటే ఉండి ప్రోత్సహించేవాడు. ఎప్పటికైనా నీకు జట్టులో చోటు దొరుకుతుందంటూ వెన్ను తట్టేవాడు. ఆ కుర్రాడి శ్రమ, ప్రాక్టీసులో అతని ఆటతీరు చూసిన జట్టు సభ్యులు ఓ అవకాశం ఇవ్వాలనుకుంటారు. అన్నట్టుగానే అవకాశం వస్తుంది. ఒంటి చేత్తో జట్టును గెలిపిస్తాడా కుర్రాడు. కానీ, ఆ తర్వాత ఆ కుర్రాడు కనబడకపోవడంతో...జట్టు కోచ్ వెదుక్కుంటూ... అతనుండే ఓ చిన్న పాకలోకి వెళతాడు. తన తండ్రి ఫొటోకు దండవేసి వుండటం చూసి, ఎప్పుడు జరిగిందని అడుగుతాడు. 'మన మ్యాచ్ జరిగిన రోజు తెల్లవారుజామున' అని చెబుతాడా కుర్రాడు. దీంతో కోచ్ ఆ కుర్రాడిపై కోప్పడతాడు ఎందుకు చెప్పలేదని. 'ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడాలని నా తండ్రి ఎప్పుడూ ప్రోత్సహించేవాడు. ఆయన బతికుండగా అవకాశం దొరకలేదు. ఆయన చనిపోయిన రోజునైనా నేనా లక్ష్యాన్ని సాధించడం చూసి, ఆయన సంతోషిస్తాడనుకున్నా. మైదానంలోని వేలమంది జనంలో ఓ మూలన కూర్చుని ఉండే మా నాన్నే నా మనసులో ఉన్నాడు. ఆయన తప్తి కోసమే ఆడాను' అంటాడా కుర్రాడు. ప్రోత్సాహం ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. లక్ష్యాన్ని సాధించేందుకు బాసటగా నిలుస్తుంది.

'సమస్యలొస్తే గందరగోళ పడకు...నువ్వు విజయం సాధించవలసిన పరీక్షలుగా భావించి వాటిని అధిగమించు' అంటాడు కారల్‌మార్క్స్. పిల్లలకు చదువుతో పాటు వారికి ఇష్టమైన వ్యాపకాలలో ప్రోత్సహిస్తే... తమ శక్తియుక్తులను ప్రతిభావంతంగా ప్రదర్శించగలుగుతారు. అలాగే, రైతులకు సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే... మట్టిని బంగారంగా మార్చగలరు. 'నీకేం తెలుసు?' అని కించబరిచే మహిళలకు...ఒక్క అవకాశం ఇస్తే ఆకాశం అంచులను తాకిరాగలరు. అలాగే, ఉత్పాదక రంగంలో ప్రోత్సాహం కీలకపాత్ర వహిస్తుంది. ప్రతి ఏడాది సెప్టెంబర్ 12న జరుపుకునే 'జాతీయ ప్రోత్సాహక దినం'... పాలకులు సృష్టిస్తున్న నైరాశ్యం నుంచి బయటపడేందుకు చిరు ప్రోత్సాహం. ఈ చిరు ప్రోత్సాహం కొండంత అండ.

# నగర అభివృద్ధికి గ్రేటర్ కాంట్రాక్టర్లు సహకరించాలి

## - గ్రేటర్ కమిషనర్ తో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ భేటీ



ద్వారకానగర్ (విజయభాను న్యూస్): నూతనముగా ఎన్నికకాబడిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జీవీఎంసీ కమిషనర్ సియం సాయికాంత్ వర్మ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడము జరిగినది. కమిషనర్ మాట్లడుతూ నగర అభివృద్ధికి అందరూ కలసి పనిచేయాలని కోరారు. సభ్యులు మాట్లాడుతూ పెండింగులో ఉన్న బిల్లులు,ఈ.ఏం.డి, ఎఫ్.ఎస్.డి మరియు ఏ.ఎస్.డి చెల్లింపులు జరపాలని కోరగా, సానుకూలముగా స్పందిస్తూ త్వరలో చెల్లింపులు జరుపుతామని చెప్పారు.

ఈ కార్యక్రమములో ఛైర్మన్ రొంగలి జగన్నాధం, అధ్యక్షులు గొంప చంద్రమౌళి, కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు పిఎ రాజు, పియస్ ప్రసాద్, బి రామానాయుడు, యమ్ సంజీవరెడ్డి, సలహాదారు వై ఇవి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి అల్లు గోవిందరావు, జాయింట్ సెక్రటరీ పిల్లా సూరిబాబు, రాజాన రాంబాబు,గణేష్ మరియు మెంబర్లు యం.రవికుమార్ పెద్దఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## పరవాడ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రంజిత్



పరవాడ:- సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరవాడ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రంజిత్ తెలిపారు... మంగళవారం అయినా విజయ భాను ప్రతినిధితో మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య దోమల బెడద ఎక్కువగా ఉంటుందని అన్నారు.. జ్వరం,జలుబు, దగ్గు ఉన్నవారు వెంటనే సంబంధిత పి హెచ్ సి ని సంప్రదించి టెస్టులు చేయించుకోవాలని కోరారు.. అలాగే మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# మాజీ మంత్రి బండారు నిరాహార దీక్షను విజయవంతం చేయండి

## నాయకులు కార్యకర్తలకు టిడిపి అధ్యక్షులు వియ్యపు పిలుపు



పరవాడ:- నేడు ఉదయం 8 గంటల నుండి మాజీ ముఖ్యమంత్రి మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసినందుకుగాను, పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో నిరాహార దీక్షలు మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరుగును అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న పేర్కొన్నారు , మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మాసవరపు అప్పల నాయుడు నిరహార దీక్ష చేపడతారన్నారు . కావున నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్పొరేట్ లు, పెందుర్తి,సబ్బవరం , పరవాడ మండల ప్రజా ప్రతినిధులు, ఎక్స్ జెడ్పిటిసిలు, ఎక్స్ ఎంపీపీలు, సర్పంచులు, ఎక్స్ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎక్స్ ఎంపీటీసీలు, మండల స్థాయి కమిటీలు, గ్రామస్థాయి కమిటీలు, బూత్ కమిటీలు, కార్యకర్తలు హాజరుకావాలని ఈ సందర్భంగా చిన్న కోరారు..

# కవి సమయం

## మనసు మాట వినదు

మనసుపై ఆధిపత్యం సాధించినవాడే విజయుడు
మానసిక చిత్తవ ృత్తులను నిరోధించటమే మహారాజయోగం
మనిషి నడవడిక మనసుపై ఆధారం
మనసే మనిషికి మకుటంలేని మహారాజు
స్పందించటం మనసు లక్షణం
నిలకడలేనితనం దీని దుర్గుణం
విసుగు, విరామం లేకుండా అవిశ్రాంతంగా
ఊసరవెల్లిలా దేహాన్ని, రూపాన్ని,
బుద్ధిని బట్టి లక్షణాలను మార్చుకుంటుంది
మనసు అనురక్తికి అంతు లేదు
మనిషిని కీలుబొమ్మను చేసి ఆడిస్తుంది
మనసుకు అభ్యాసాన్ని అలవరిస్తే,
దివ్యత్వాన్ని అందిస్తుంది
మనసుతోనే పరమాత్మను చూడగలం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : శ్రావణం,చతుర్ధశి రా.తె. 4.04
మఖ రా. 2.36 వ.మ. 1.19ల 3.05

గురువారం
13-09-2023

a **మేషం** : బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. b **వృషభం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయాణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు.C **మిథునం** : వైద్యులకు శస్త్ర చికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవ సరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండ టం మంచిది. d **కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు, నేర్పు అవసరమని గమనించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభి స్తుంది. రాజకీయ రంగాల్లో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. e **సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. f **కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసుకుంటాయి. g **తుల** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. h **వృశ్చికం** : అపరిష్కృతమై మీ సమ స్యలు పరిష్కార దిశగా పయనిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమ వుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. i **ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు. j **మకరం** :ఉపాధ్యా యులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వాతా వరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకా గ్రత అవసరం. స్త్రీలకు అలం కారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. k **కుంభం** : కొత్త అనుభవం ఎదురై నందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరు తుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. L **మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో పునారాలోచన మంచిది.

# బాబాను దర్శించిన యోగులు

## సంకీర్తన

స్వామి భక్తులు సతీష్ దేశాయ్‌గారు 1975 ప్రాంతాలలో ఈ యోగిని కలుసుకొనటం జరిగింది. వారితో సంభాషించిన తరువాత వారితో ఆత్మీయత పెరిగి, దేశాయ్‌గారు వారిని గురూజీగా భావించటం ఆరంభించారు. ఆ గురూజీ తమ ఇంట్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ సతీష్ దేశాయ్‌గారిని కూడా ఆ పూజలకు రమ్మని పిలుస్తుండేవారు. ఒకరోజు అలా పూజలు, భజనలు ముగిసిన తరువాత ఆయన హారతి ఇవ్వటం మొదలుపెట్టారు. హారతిపాట అయిపోయిన తరువాత కూడా ఆయన హారతి ఇస్తూనే ఉన్నారు! అలా పది నిముషాలు గడిచిపోయాయి. మెల్లగా మళ్ళీ భజన ప్రారంభించారు.


అయిదు నిముషముల తరువాత ఆ యోగి స్పృహతప్పి పడిపోయారు. ఆయన దేహం వణికిపోతోంది. అప్పుడు ఆయనకు విభూతిని తినిపించారు. మెల్లగా ఆయన తేరుకొని, పూజ సాగించారు. ఆ సన్నివేశం అందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగించింది.

మరునాడు దేశాయ్‌గారు, వారి పిన్నిగారు ఆ యోగిని కలుసుకొన్నప్పుడు నిన్నటి సంఘటన గురించి అడిగితే 'అప్పుడు నేనిక్కడ లేను, వైట్‌ఫీల్డ్ వెళ్ళాను. అక్కడ స్వామి ఉయ్యాలలో కూర్చొని ఉన్నారు. బాబా నన్ను దగ్గరకు పిలిచి-చాలా బాగుంది. ఇంకా చెయ్యి-అని ఆదేశించారు" అని తెలియజేశారు. అది విని వారు ఆశ్చర్య పోయారు. దేశాయ్‌గారిని పిన్నిగారు ఈ విషయంలోని నిజాలు తెలుసుకుందామని మరునాడు బెంగుళూరుకు ఫోను చేసి వివరాలు అడిగితే, స్వామి క్రితం సాయంత్రం గం॥ 7.30 నుండి ఒక గంటకు పైగా ఉయ్యాలలోనే కూర్చొని ఉన్నా రని రూఢి అయింది.

ఆ రోజుల్లోనే ఆ యోగివర్యుల దగ్గరకు దిలీప్ పటేల్ అనే ఒక పిల్లవాడు వస్తూండేవాడు. అతను అన్నగారితో పాటు కెనడాలో ఉంటున్నాడు. ఒకరోజున ఆ యోగి దిలీప్ పటేల్ గురించి చెప్తూ ' ఈ పల్లవానికి కేన్సర్ వ్యాధి అంత్యదశలో ఉన్నది. ఇతని ఎడమ చంకలో ఉల్లిగడ్డ సైజులో ఒక గడ్డ ఉన్నది. కెనడా, యు.కెలోని డాక్టర్లు వీనికి నాలుగు నెలల జీవితం మాత్రమే ఉన్నదని చెప్పారు' అని తెలియజేశారు. అందు వలన తాను బాబాకు ఈ విషయం విన్నవించుకొని, ఈ పిల్లవాణ్ణి కాపాడమని ప్రార్థిస్తూ ఉన్నానని ఆ యోగి చెప్పారు. దిలీప్ పటేల్‌ను బృందావనంలోను, పుట్టపర్తిలోను ఎప్పుడు వీలైతే అప్పుడు బాబా దర్శనం చేసుకొంటూ ఉండమని ఆదేశించి, అతనికి 5 అంగుళాల మంచి గంధపు 'మంత్రదండం' ఒకటి ఇచ్చి దానిని కేన్సర్ ఉన్న చంకలో పెట్టుకొనమని, వీలయినంత విభూతిని తింటూ ఉండమని సలహా ఇచ్చారు.


ఆ యోగి ప్రార్థన ఫలించింది! బాబా అపారమైన అనుగ్రహాన్ని అతనిపై ప్రసరింపజేశారు. ఇప్పుడు దిలీప్ పటేల్ సంపూర్ణమైన ఆరోగ్యవంతుడుగా కెనడాలో నాలుగు హోటళ్ళకు అధిపతిగా వుంటున్నాడు.

సతీష్ దేశాయ్‌గారు ఆ యోగివర్యులతో తాము పొందిన ప్రత్యక్షమైన అనుభవాలను ఇలా తెలియజేస్తున్నారు - గురూజీతో కలిసి తీర్థయాత్రలు చేసే భాగ్యం నాకొకసారి కలిగింది. ఆ సమయంలో గురూజీ ఆత్మ, పరలోకాలు, తదితర ఆధ్యాత్మిక విషయాల గురించి సుదీర్ఘంగా సంభాషిస్తూ ఉండేవారు. స్వామి అనుగ్రహంతో తమకు కలిగిన అనుభూతుల వివరాలను విశదీకరించేవారు. స్వామి తమకు ప్రసాదించిన దివ్యదర్శనము ద్వారా అవతార పురుషులైన



వామనుడు, పరశురాముడు, ఆంజనేయస్వామి, అభిమన్యుడు మొదలగువారి గురించి తాము చూసి గ్రహించిన విషయాలను చెప్పేవారు. ఇవన్నీ దర్శించటానికి స్థలాన్ని, సమయాన్ని ఎలా సమకూర్చుకోగలుగుతున్నారని అడిగితే 'చాలా తేలిక. నాకు తీరిక ఉన్నప్పుడల్లా స్వామినే తలుచుకొంటూ ఉంటే, ఆయన ఆయా సన్నివేశాలను నాకు చెప్తూ, ఆ సన్నివేశం యొక్క పూర్తి దృశ్యాన్ని నాకు దర్శనం కలుగజేస్తారు. అప్పుడు నేను ప్రత్యక్షంగా చూడగలుగుతున్నాను' అని చెప్పారు. ఆ యోగివర్యులు ఒకసారి మా పినతల్లిగారింటికి వచ్చినప్పుడు నేను పరమహంస యోగానంద రచించిన, 'ఆటో బయోగ్రఫీ ఆఫ్ ఎ యోగి' పుస్తకం చదువుతున్నాను.


...సశేషం


బాబ్జి

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**-ముఖేష్ కుమార్ మీనా , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు , జాయింట్ కలెక్టర్లతో ఓటరు జాబితా సవరణ -2024 కార్యక్రమం పై సమీక్ష**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఓటరు జాబితా సవరణ-2024 కార్యక్రమం జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు , జాయింట్ కలెక్టర్లతో ఓటరు జాబితా సవరణ -2024 కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. 06.01.2022 నుండి తొలగింపుల రీ-వెరిఫికేషన్, అనర్హుల ఓటర్లపై రాజకీయ పార్టీల ఫిర్యాదులు, స్థితి, ఫారం 6, 7 , 8 పెండెన్సీ , ఇంటింటికి ఓటరు సర్వే లో తీసుకున్న చర్యలు , క్రమరాహిత్యాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎపిక్ కార్డుల ముద్రణ , పంపిణీ మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అన్నారు . ఓటరు జాబితాలో పేర్లు తొలగింపు ప్రక్రియ వివాద రహితంగా నిర్వహించాలని, నిబంధనలను పకడ్బందీగా పాటిస్తూ క్షేత్రస్థాయి విచారణ తర్వాత మరణించిన వారిని, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు , రెండు సార్లు నమోదు కాబడిన వాటిని గుర్తించి ఒక పేరును జాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు. విశాఖ జిల్లా ఓటర్ల జాబితా సవరణ-2024 కు సంబందించిన ప్రగతి వివరాలను జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తొలగింపుల రీ-వెరిఫికేషన్, అనర్హుల ఓటర్లపై రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఫారం 6, 7, 8 పెండెన్సీ , ఇంటింటికి ఓటరు సర్వే లో తీసుకున్న చర్యలపై సీఈవోకు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుండి కలెక్టర్ డా ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ,జిల్లా రెవిన్యూ అధికారి కె మోహన్ కుమార్, విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , భీమిలి ఆర్డివో భాస్కర్ రెడ్డి , ఈఆర్వోలు , ఏఈఆర్వోలు , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతంగా పునః పరిశీలన పూర్తి

కాకినాడ : రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా పునః పరిశీలనను చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లడారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2024 ప్రక్రియ, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపు అభ్యంతరాల పరిష్కారం, ఓటర్ల పునః పరిశీలన, పోలింగ్ కేంద్రాల మార్పు, ఎపిక్ కార్డుల జనరేషన్ తదితర అంశాలపై ఎన్నికల సీఈవో.. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా. కృతికా శుక్లా.. అధికారులతో కలిసి హాజరయ్యారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 6, 2022 తేదీ నుంచి ఆగస్టు 9, 2023వ తేదీ వరకు వచ్చిన మరణించిన, ఆచూకీ లభించని కేసులు అన్నిటిని పునః పరిశీలన చేపట్టినట్లు ఎన్నికల సీఈవోకి కలెక్టర్ వివరించారు. నిర్దేశిత గడువులోపు పునః పరిశీలన ప్రక్రియ నూరు శాతం పూర్తిచేయడం జరిగిందని, జిల్లాలో 1,634 పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగినటువంటి ఇంటింట సర్వే వివరాలు, ఫారం 6, ఫారం 7, ఫారం 8లకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అభ్యంతరాలను పరిష్కరించే నిమిత్తం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహిస్తున్నట్ల ఆమె వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల ప్రత్యేక సంక్షేప సవరణ జాబితా- 2024 రూపకల్పనపై చేపట్టిన ఓటర్ల పునః పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం, నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. కొత్త ఓటు నమోదుకు జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదుకు అర్హులని కలెక్టర్ వివరించారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అన్ని బూత్ స్థాయి ఏజెంట్స్ నియామకం పూర్తి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు సమావేశంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, ఆర్.వెంకటేశ్వరరావు (వైసీపీ), సీహెచ్ రమేష్ బాబు (భాజపా), కె. కృష్ణమోహన(ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు హాజరయ్యారు.

# డయల్ యువర్ కలెక్టర్ కు 19 కాల్స్



కాకినాడ : ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నమని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 19 మంది సంక్షేమ పథకాల లబ్ధి, విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టరుకు నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను గడువులోగా పరిష్కరించాలన్నారు. ఫోన్ద్వారా తెలియజేసిన 19 మంది వ్యక్తుల సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ సమస్యలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాం, బొబ్బిలిలో జగనన్నకు చెబుదాం వాయిదా

విజయనగరం : ఈ నెల 13 న రాజాం, 15 న బొబ్బిలి నియోజకవర్గ కేంద్రాల్లో జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటన కారణంగా ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్డి అనిత తెలిపారు. మళ్ళీ ఎప్పుడు నిర్వహించేదీ తరువాత తెలియజేస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సీజ్ అయిన మోటార్ బైక్స్ ఆటో వేలాము




సాలూరు విజయ భాను న్యూస్ : సాలూరు టౌన్ పరిధిలో నాటు సారా, బ్రాందీ లతో సీజ్ అయిన వెహికల్స్ మంగళవారం మన్యం జిల్లా డీఎస్పీ మురళీధర్ రావు సమక్షంలో వేలం వెయ్యటం జరిగింది. ఈ వేలంలో ఒక ఆటో, తొమ్మిది వెహికల్స్ మంగళవారం వేలంలో పాడుకోన్నారు అని టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సారా బ్రాందీ లతో సీజ్ అయిన వెహికల్స్ వేలం వెయ్యగా ఈరోజు ఒక ఆటో ఒక బైకు వేలంలో పాడుకోన్నారని రూరల్ ఎస్సై దక్షిణామూర్తి తెలిపారు. మరియు టౌన్ పరిధిలో రైడ్ లో దొరికినటువంటి సారా 850 లీటర్లు, 401 బ్రాందీ సీసాలు, మరియు రూరల్ పరిధిలో దొరికినటువంటి సీసాలు సారాన్ని కూడా కొట్టక్కి పాత బ్రిడ్జి దరి డిస్పోజల్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా డీఎస్పీ ఎస్సీ అండ్ ఎస్టీ సెల్ ఇంచార్జ్ ఎస్డిఈఓ మురళీధరరావు పార్వతీపురం సబ్ డివిజన్ వారి సమక్షంలో డిస్పోల్ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఎస్ ఐ లు నరసింహామూర్తి భాస్కరరావు రూరల్ ఎస్సై దక్షిణామూర్తి, సెబ్ అధికారులు, పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

## ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైన జిల్లాస్థాయి యువజనోత్సవాలు

## యవతలో సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయి

### జాయింట్ కలెక్టర్ ఎం నవీన్



శ్రీకాకుళం : యవతలో సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయి అని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ప్రభుత్వం మహిళా కళాశాలలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ యువత మంచి మార్గం వైపు పయనించేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ధృడమైన సంకల్పం క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గత సంవత్సరం మనజిల్లా నుండి ఎంపికై జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందన్నారు. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం జాతీయ యువజనోత్సవాలలో జిల్లాయువత ప్రతిభ కనబరచాలన్నారు యవతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని, అలాగే జిల్లాస్థాయి యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. సెట్ శ్రీ సిఈఓ ప్రసాద రావు మాట్లాడుతూ యువతకు యువజన సర్వీసుల శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఒక్క కళాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎంపిక కావాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు ప్రదర్శనలు మైమరపించజేశాయి. వాద్య, గాత్ర, నృత్య విన్యాసాలు వీనులవిందుగా సాగాయి.

ఈ ప్రదర్శనలను తిలకించిన యువతీ యువకులు కేరింతలు కొట్టారు. కరతాళ ధ్వనులు, ఈలలతో తమ సహచరులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సెట్ శ్రీ సిఈఓ ప్రసాద రావు, మెప్మా పథక సంచాలకులు కిరణ్, వయోజన విద్య ఉప సంచాలకులు ఎం. వెంకటరమణ, ఉపాధి కల్పనాధికారి సుధా, ఇంటెక్ సభ్యులు రాధా ప్రసాద్, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, చిఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణరావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్య చంద్ర, సెట్ శ్రీ అప్పలనాయుడు, సహాయ మేనేజర్ కె. వి. రమణ, నైర వ్యవసాయ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, ఐఐఐటీ కళాశాల, ప్రభుత్వం మహిళా కళాశాల, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో చీఫ్ జీతం.. ఎంతో చెప్పిన హర్ష గోయెంకా

న్యూఢిల్లీ : ప్రముఖ వ్యాపారవేత్త హర్ష గోయెంకా సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ.. ఎన్నో విషయాలను పంచుకుంటూ ఉంటారు. ఆయన పోస్టులు, వీడియోలు స్ఫూర్తిని కలిగించడంతో పాటు ఆలోచింపజేస్తాయి. తాజాగా గోయెంకా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ నెల జీతంపై కొత్త పోస్టు పెట్టారు.

"ఇస్రో చీఫ్ సోమనాథ్ నెలకు రూ. 2.5 లక్షలు వేతనంగా పొందుతున్నారు. మీరు చెప్పండి. ఇది ఆయనకు సరైన జీతమేనా? డబ్బే కాకుండా ఉన్నతమైన ఎన్నో అంశాలు ఆయన లాంటి వ్యక్తులను ప్రేరేపిస్తాయని మనం అర్థం చేసుకోవచ్చు. సాంకేతికత, పరిశోధనల్లో అంకితభావంతో ఆయన కృషి చేస్తున్నారు. సోమనాథ్ లాంటి వారు దేశం గర్వపడేలా చేయాలనుకుంటారు. కాబట్టి ఆయన లాంటి వ్యక్తులకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని గోయెంకా ట్వీట్ చేశారు.

ఇప్పటివరకు 7 లక్షల మందికి పైగా ఈ పోస్టును వీక్షించారు. చాలా మంది నెటిజన్లు గోయెంకా చేసిన ట్వీట్తో ఏకీభవించారు. "అంకితభావం, నిబద్ధతలే ఆయనను అభివృద్ధి వైపు నడుపుతున్నాయి. వాటికి డబ్బు కొలమానం కాదు. సాంకేతికత, పరిశోధనలు, దేశ అభివృద్ధి కోసమే వారు కృషి చేస్తారు" అని ఒకరు "మీరు సరిగ్గా చెప్పారు. ఆయన లాంటి వారు ఇల్లు, కారు, డబ్బు కోసం కాకుండా దేశం కోసం పనిచేస్తున్నారు"అని ఇంకొకరు రాసుకొచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రక్షణ వస్త్రాలు పంపిణీ చేసిన సభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస,సెప్టెంబర్ 12: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పించేలా పలు చర్యలకు ఉపక్రమించిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఓ వ్యక్తిగత ఆరోగ్య కిట్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు నగరాల్లో ప్రజానీకం యొక్క ఆరోగ్యాలకు పరిరక్షకులుగా నిలుస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ..

వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలను చేపట్టిందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచేలా చూస్తూనే, వారి సేవలకు తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ సందర్భంగా 56 మంది పురుష పారిశుద్ధ్య కార్మికులకు,24 మంది మహిళ పారిశుద్ధ్య కార్మికులకు సుమారు మూడు లక్షల రూపాయల తో రక్షణగా నిలిచే వస్త్రాలు,కిట్లను సభాపతి తమ్మినేని అందజేశారు.

గతంలో మున్సిపల్ శాఖ నుండి తమకు అవసరమయ్యే రక్షణగా నిలిచే వస్త్రాలు,ఆరోగ్య కిట్లు సమకూర్చే వారన్నారు.గత కొన్ని ఏళ్లుగా వీటిని మంజూరు చేయడం నిలిపివేశారన్నారు. దీనివలన తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభాపతి దృష్టికి తీసుకు వచ్చామన్నారు.


ఉన్నతాధికారులతో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూసిన సభాపతి తమినేని సీతారాంకు పారిశుద్ధ్య కార్మికులు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు పొన్నాడ చిన్నారావు,దుంపల శ్యామలరావు దుంపల చిరంజీవి మామిడి రమేష్ కుమార్ బొడ్డేపల్లి రాజు బోడ్డేపల్లి రమణమూర్తి,సాదు చిరంజీవి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత

ఆముదాలవలస,సెప్టెంబర్ 12: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలు గతం కంటే మెరుగుపడ్డాయని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. వైద్యులు తమ సేవలను విస్తృత పరిచినప్పుడే, సర్కారీ వైద్యశాలలలో ఓ పి సంఖ్య క్రమేపి మెరుగవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో మెట్టెక్కివలస,మరియు మోనింగ్ వారి వీధి అర్బన్ హెల్త్ సెంటర్లకు తమ్మినేని ఇందుమతి,శ్రీరామ్మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను సంస్థ మేనేజింగ్ ట్రస్టి తమ్మినేని వాణి సీతారాం సమర్పించారు.వీటిని సభాపతి ఆయా వైద్యాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విద్యా,వైద్య రంగాలు పురోగతిలో పయనిస్తున్నాయన్నారు. ముఖ్యంగా వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్లు,మొబైల్ వైద్యం ద్వారా ప్రాథమిక చికిత్స గ్రామాల్లో అందుబాటులోకి వచ్చాయన్నారు.వైద్య రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలకు, స్వచ్ఛంద సంస్థల సేవలు కూడా తోడైతే అద్భుతమైన మార్పు సాధ్యమన్నారు. తమ్మినేని ఇందుమతి శ్రీరామ్మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య వైద్య రంగాలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని సభాపతి అన్నారు.కరోనా వంటి కష్ట కాలంలోనూ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ కోసం రోగులు అవస్థలు పడ్డారన్నారు.ఆ సమయంలో వారి బాధలు వర్ణతీతమన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో కరోనా రోగులకు అన్ని విధాలు చేదోడు, వాదోడుగా నిలిచేందుకు ఇందుమతి, శ్రీరామ్మూర్తి చారిటబుల్ ట్రస్ట్ తోడ్పాటు అందించిందన్నారు. సంస్థ తరఫున రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త నిల్వల కేంద్రానికి చేదోడుగా నిలిచిందన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి ప్రజోపయోగ కార్యక్రమాల్లో అమూల్యమైన సేవలు అందించేందుకు ఇందుమతి,శ్రీరామ్మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు రావాలని ఆకాంక్షించారు.మిగిలిన స్వచ్ఛంద సంస్థలు స్ఫూర్తిగా తీసుకొని ఇటువంటి అమూల్యమైన సేవలు అందించేలా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు పొన్నాడు చిన్నారావు,దుంపల శ్యామలరావు దుంపల చిరంజీవి మామిడి రమేష్ కుమార్ బొడ్డేపల్లి రాజు బోడ్డేపల్లి రమణమూర్తి,సాదు చిరంజీవి రవికాంత్ అనిల్ ముత్త విజయ్, మెట్ట జోగారావు మరియు వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




# మహిళల ఆరోగ్యకరమైన ఆహారాలు



ఆరోగ్యకరమైన ఆహారాలు అంటే సహజంగా పచ్చటి కూరగాయలు, ఆకు కూరలు, తాజా పండ్లు, గింజ ధాన్యాలు, పప్పులు మొదలైనవిగా వుంటాయి. అయితే, కొంత మంది మహిళ లకు 30 సంవత్సరాల వయసు పైబడినవరికి విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలు కావాలి. వ్యాధులతో పోరాడటానికి, సంతానోత్పత్తికి, ఆరోగ్యకరమైన శరీరంకొరకు వీరికి ఈ ఆహారాలు ప్రధానం. మీరు కనుక 30 సంవత్సరాలుపైబడిన మహిళలైతే, విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చండి.

30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆహారం!

ఐరన్ అధికంగా - మహిళ ప్రతినెలా తన శరీరంనుండి పిరియడ్ కారణంగా కొంత ఐరన్ నష్టపోతుంది. ఐరన్ తగ్గితే అది మిమ్మల్ని బలహీనపరచి శరీరంలో రక్తహీనత ఏర్పరుస్తుంది. ఐరన్ అధికంగా వుండే ఆహారాలు, అలసట పొగొట్టి, రక్తహీనత, జుట్టు రాల టం, తలనొప్పి వంటివి కలిగించ కుండా వుంటాయి. పచ్చని కూరలు, ఆకు కూరలు, బచ్చలి, గోంగూర, బీన్స్ వంటి వాటిలో ఐరన్ అధికం. లివర్, టూనా చేప కూడా అధిక ఐరన్ కలిగి వున్నాయి.

పండ్లు - 30 సంవత్స రాలు పైబడిన మహిళకు పచ్చి లేదా తాజా పండ్లు మంచి పోషకాలనిస్తాయి. వీరికి ఐరన్, కాల్షియం రెండూ ప్రధానం. బొప్పాయి, బఠాణీ, ఆలివ్, స్ట్రాబెర్రీ, ఆరెంజ్, కేన్ బెర్రీలు జంక్ ఫుడ్ బదులుగా తినండి. ఆకలి, అలసట లను వదలాలంటే పండ్లు తినాలి

కాల్షియం - విటమిన్ డి, మెగ్నీషియంలతో ఇది వస్తుంది. 30 సంవత్సరాల పైన మంచి కార్బోహైడ్రేట్లు, కొవ్వులు మిమ్మల్ని రక్తపోటునుండి, గుండె జబ్బులనుండి కాపాడ తాయి. కొవ్వు తక్కువగా వున్న పాల ఉత్పత్తులు, గోంగూర, బచ్చలి, వేపిన చేపలుసల్మాన్, టూనా, కొవ్వు తక్కువవుండే జున్ను, గుడ్లు, వెన్నతీసిన పాలు , గింజలు తినాలి. జంతు సంబంధిత ప్రొటీన్లు శరీరంనుండి కాల్షియం తీసుకుంటాయి.

కనుక వీటిని తగ్గించండి. సాధ్యమైన మేరకు మొక్కల సంబంధిత ఆహారాలు తినాలి.

కొవ్వులు - చెడు కొల్లెస్టరాల్ తగ్గాలంటే మోనోశాట్యురేటెడ్ ఆహారాలు తినాలి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి రాకుండా చేస్తాయి.

బాదంపప్పులు, జీడిపప్పులు, బీఫ్, ఓట్ మీల్, పస్తా, బ్రౌన్ బ్రెడ్, వాల్ నట్స్, నువ్వులు, గుమ్మడి గింజలు మొదలైనవి మోనో శాట్యురేటెడ్ కొవ్వులు కలిగి వుంటాయి. మొక్క సంబంధిత నూనెలు ఆలివ్ నూనె, కెనోలా నూనె, గ్రేప్ సీడ్ నూనె, అవిసె గింజల నూనె మొదలైనవి కూడా 30 ఏళ్ళ మహిళలకు మంచివే.


ఈ వయసు మహిళలు, ఆహారం ఒకటే తీసుకుంటే చాలదు. శారీరక సౌష్టవం కొరకు క్రమం తప్పకుండా కొంత సమయం రోజూ వ్యాయామం కూడా చేయాలి. తగినంత నీరు తాగి శరీరంలోని మలినాలు విసర్జించాలి.

# డెంగ్యూ జ్వరానికి నివారణ మార్గాలు



డెంగీ అనేది ఒక వైరస్. 'ఈడిస్ ఈజిప్టై' అనే ఒక రకం ఆడదోమ కుట్టడం ద్వారా ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటుంది. ఈ వైరస్ జీవితచక్రమం దోమల నుంచి మనుషులకు, మనుషుల నుంచి దోమలకు ఇది ఒక విష వలయంలా ఉంటుందన్నమాట. దోమ, దోమ కుట్టిన 5 నుంచి 6 రోజులకు జ్వరం ప్రారంభమవుతుంది. పగలు కుట్టే దోమల వల్ల ఈ విషజ్వరం వ్యాపిస్తుంటుంది. దోమలకు ఆవాసం: నిలువ నీళ్లల్లో ఈడిస్ ఈజిప్టై దోమ గుడ్లు పెడుతుంది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, అండర్‌గ్రౌండ్ ట్యాంకులు, కూలర్లు, ఇంట్లోని పాత్రలు, ఫ్లవర్‌వాజులు, నీటి కుండీలు, పాతటైర్లు, పనికిరాని పడేసిన బాటిళ్లు, పాత్రలు, డబ్బాలు... ఇలా ఎక్కడ నీళ్లు నిలువ ఉండటానికి అవకాశం ఉంటే అక్కడ ఈ దోమ గుడ్లు పెడుతుంది. ఈ నీళ్ల నుండి వారం, పది రోజుల్లో లక్షలాది దోమలు తయారవుతాయి. ఇవి చల్లగా ఉండే, నీడగా ఉండే ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకుంటాయి. అంటే మన ఇళ్లల్లో కర్టెన్ల వెనకా, తలుపుల వెనకా, గోడల మాటన విశ్రమించి మధ్యాహ్నం, సాయం సమయాలలో కుట్టడం ప్రారంభిస్తాయి. సాధారణంగా ఈ దోమలు అరమైలు కంటే ఎక్కువ దూరానికి తిరగలేవు. అయితే బస్సుల్లో, రైళ్లల్లో, విమానాల్లో ఇతర వాహనాల్లో చేరి ఎంతదూరమైనా వెళ్తాయి. డెంగీ జ్వరమని అనుమానించినప్పుడు ఆందోళన చెందకుండా వైద్యుని సలహా తీసుకోవడం తప్పనిసరి. అవసరాన్ని బట్టి వైద్యులు రక్తపరీక్షలు చేయించి, చికిత్స ఇస్తారు. డెంగీ లక్షణాలు : 2 నుంచి 7 రోజుల వరకూ జ్వరం తగ్గకపోవడం ఒళ్లంతా తీవ్రమైన నొప్పులుగా ఉండటం (కండరాలలో, కీళ్లలో, తలలో విపరీతమైన నొప్పి వస్తుంటుంది) చర్మంపై ఎర్రటిమచ్చలు ర్యాష్‌లాగా కనిపించడం తెల్ల రక్తకణాలు బాగా పడిపోవడం (ఇది రక్తపరీక్షలో తెలుస్తుంది) హిమోగ్లోబిన్ 16 శాతం కంటే ఎక్కువ ఉండటం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గిపోవడం (రక్తపరీక్షలో తెలుస్తుంది) ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా బాగా తగ్గిపోతుంది. వీటి సంఖ్య సాధారణంగా 1.5 లక్షల నుంచి 4.5 లక్షలు ఉండాలి. కానీ... డెంగీ వ్యాధిలో ప్లేట్‌లెట్స్ సంఖ్య బాగా తగ్గిపోతుంది. ప్లేట్‌లెట్స్ అనేవి రక్తస్రావం జరగకుండా ఆపే కణాలు. అవి తగ్గడం వల్ల శరీరం లోపలి భాగాల్లో రక్తస్రావం జరిగి, అది ప్రమాదకరమైన పరిస్థితికి దారితీయవచ్చు. జ్వరం వచ్చిన మూడో రోజు నుంచి రెండో వారాంతం వరకు ఎప్పు డైనా ఇలా జరగవచ్చు. (అయితే మొదటివారం లోనే ఇది కనిపించే అవకాశాలు ఎక్కువ). ఇది ప్రమాదకరమైన దశ. ఈ సమయంలో రోగిని పర్య వేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి. చికిత్స: లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. రోగికి బాగా విశ్రాంతినివ్వాలి ఈ జ్వరానికి యాంటీబయాటిక్స్ పనిచేయవు. (కానీ సెకండరీ ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు దాన్ని నియంత్రించడానికి తగిన యాంటిబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది). ఐవీ ఫ్లుయిడ్స్ ఇచ్చి బీపీని పడిపోకుండా చూసుకోవడం అవసరం. పారాసిటమాల్ మాత్రలు డాక్టర్ల సూచన మేరకు ఇవ్వాలి పథ్యం అవసరం లేదు. అయితే తాజాగా, వేడిగా ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. జ్వరం రెండు నుంచి ఏడు రోజుల్లో పూర్తిగా తగ్గిపోతుంది. జ్వరం తగ్గినా... తీవ్రమైన కడుపునొప్పి, మలం నల్లగా రావడం, చర్మంలో ఎర్రటి మచ్చలు, ముక్కు నుంచి రక్తం కారడం, ఒళ్లు చల్లబడటం, విపరీతంగా చెమటపట్టడం... ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. వీటిని ప్రమాద సూచికలుగా గుర్తించాలి. వెంటనే ఆసుపత్రిలో చేర్పించి వైద్యులతో చికిత్స ఇప్పించాలి. చికత్సతో పాటు డెంగీ పేషంట్స్ ఫుడ్ డైట్ లో ఫాలో అవ్వాలి. ఈ లక్షణాలున్నప్పుడు సరైన ఆహార నియాలమాలు పాటించగలిగితే శరీరంలో మరే ఇతర భాగాలకు హాని కలగకుండా పూర్తి శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీరు ఈ డెంగీ ఫీవర్ నుండి త్వరగా కోలుకోవడానికి ఈ ఆహారాలు బాగా సహాయపడుతాయి. డేంగీ లక్షణాలున్నవారు వీటిని ఖచ్చితంగా తినాలనే నియమం లేదు. కానీ వీటిని తీసుకోవడం వల్ల డెంగీ పేషంట్స్ కు కోలుకోవడానికి గొప్పగా సహాయపడుతాయి. మరి అటువంటి ఆహారాలేంటో ఒకసారి చూద్దాం...

**ఆరెంజ్:** డెంగీ రోగికి ఒక మంచి ఆహారం సిట్రస్ పండ్లు, ఆరెంజ్ జ్యూస్ మరియు పండ్లలో పుష్కలమైన విటిమిన్ సి మరియు శక్తి నిండి ఉంటుంది. ఆరెంజ్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల, ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. యూరినరీ అవుట్ పుట్ ను మెరుగుపరిచి యాంటీబాడీస్ ప్రోత్సహించి రోగి త్వరగా కోలుకొనేందుకు సహాయపడుతుంది.



**బొప్పాయి:** డెంగ్యు పేషంట్స్ కు బొబ్బాయి ఆకులు చాలా మంచిదని డాక్టర్స్ మరియు నిపుణులు సూచిస్తుంటారు. అందుకు 2తాజా బొప్పాయి ఆకులను తీసుకొని, వాటిని మెత్తగా పేస్ట్ చేసి, వాటి నుండి జ్యూసును తీసి, ప్రతి రోజూ ఉదయం మరియు రాత్రి రెండు చెంచాల జ్యూస్ ను డెంగ్యూ రోగికి ఇచ్చినట్లైతే రోగి త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంది. డెంగీ ఫీవర్ కు ఇది ఒక బెస్ట్ హోం రెమడీ.

**గంజి:** ఈ ప్రాణాంతక వైరస్ తో పోరాడాలంటే డెంగీ రోగికి ఒక బెస్ట్ ఫుడ్ గంజి. గంజి తాగడం వల్ల పేషంట్ లో కొంత శక్తిని, బలాన్ని నింపడానికి సహాయపడుతుంది. గంజి తాగడానికి, మింగడానికి చాలా తేలికగా ఉంటుంది. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.



**హెర్బల్ టీ:** డెంగీ ఫీవర్ తో బాధపడుతున్న వారు, ఈ ఫీవర్ ను తగ్గించుకోవడానికి ఒక మంచి మార్గం నేచురల్ హెర్బల్ టీ తాగడమే. ఈ హెర్బల్ టీ అల్లం మరియు యాలకులతో తయారు చేయబడి ఉంటుంది. ఇది చాలా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇది డెంగ్యు పేషంట్స్ కు ఒక మంచి ఆహారం.

**కొబ్బరి బోండాం:** డెంగీ ఫీవర్ తో పోరాడుతున్నప్పుడు, పేషంట్ ఎంత ఎక్కువగా కొబ్బరి బోండాం తాగితే అంత మంచిది. కొబ్బరి నీళ్ళు శరీరం ద్వారా కోల్పోయిన ఎలెక్ట్రోలైట్స్ మరియు ఇతర ట్రేస్ మినిరల్స్ ను నింపి శరీరంను డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది.

**వెజిటేబుల్ జ్యూస్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడుతున్న పేషంట్స్ కు ఒక మంచి ఆహారం తాజాగా ఉండే క్యారెట్, కీరదోస జ్యూస్ లు మరియు గ్రీన్ లీఫీ వెజిటేబుల్. నిపుణుల ప్రకారం మనుషులకు కావల్సిన పుష్కలమైన న్యూట్రీషియన్ వీటి ద్వారా అందుతుందని, దాంతో పేషంట్స్ త్వరగా కోలుకుంటారని సూచిస్తుంటారు.

**పండ్ల రసాలు:** డెంగ్యు పేషంట్స్ కు చాలా ఆరోగ్యకరమైన ఆహారం విటమిన్ సి ఫుడ్స్. రోగి యొక్క రోగనిరోధక శక్తిని పెంపొంధించుకోవడానికి విటమిన్ సి బాగా సహాయపడుతుంది మరియు అడ్రినల్ హార్మోన్స్ నిర్మాణం కోసం ఇది చాలా ముఖ్యమైనవి.స్ట్రాబెర్రీ, జామకాయ,కివి మరియు బొప్పాయి వంటి సి విటమిన్ ఆహారాలు లైఫో సైట్స్ ఉత్పత్తిలో సహాయపడుతాయి . ఇది కూడా బాక్టీరియా మరియు వైరస్ మీద ప్రత్యక్షప్రభావం కలిగి ఉంటుంది.

**ప్రోటీన్ రిచ్ ఫుడ్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడే వారికి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ చాలా అవసరం. పాలు, డైరీప్రొడక్ట్స్, గుడ్లు వంటివి చాలా ముఖ్యం. ఈ వైరస్ తో పోరాడాలంటే డెంగ్యు పేషంట్ చేపలు మరియు చికెన్ కూడా తినడం వల్ల సహాయపడుతుంది.

**సూప్స్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడే వారికి కావల్సిన శక్తిని, బలాన్ని అందివ్వడానికి సూప్స్ చాలా బాగా ఉపయోగపడుతాయి. జాయింట్ పెయింట్స్, కండరాల నొప్పుల నివారించడానికి, పేషంట్స్ లో ఆకలిని మరియు రుచిని కలిగించడానికి ఇవి బాగా సహాయపడుతాయి.

**నిమ్మరసం:** డెంగ్య ఫీవర్ తో బాధపడేవారిలో శరీరంలోని హానికర వైరస్ మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి నిమ్మరసం బాగా సహాయపడుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఉండే వైరస్ మూత్రం ద్వారా బయటకు విసర్జింపబడుతుంది. మరియు శరీరంలోకి వైరస్ చేరికను తగ్గిస్తుంది.

# రుగ్మతలకు దివ్యౌషధం !



వేసవి కాలం వచ్చిందంటే చాలు కర్బూజాలు, మామిడి, పుచ్చకాయలు దర్శనమిస్తుంటాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకొదగ్గవి మాత్రం కర్బూజ పండ్లు. ఇవి మామిడి పళ్లంత రంగూ రుచీ ఉండవు, పుచ్చకాయలంత ఆకర్షణీయంగానూ కనిపించవు. అందుకే చాలామంది దృష్టి వీటి మీదకు పోదు. కాని కర్బూజ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. పుచ్చకాయలో శక్తి చాలా తక్కువ. ప్రొటీన్ తక్కువ. కొవ్వు తక్కువ. కొలెస్టరాల్ అసలు ఉండదు. పిండి పదార్ధాలు ఎక్కువ. పీచు పదార్ధాలు ఎక్కువ. సోడియం తక్కువ. విటమిన్లలో విటమిన్-ఎ, ఫోలేట్, విటమిన్-సిలు ఎక్కువ. రాబోయే వేసవి కాలంలో ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదట ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా ఈ కాలంలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. ఎ, బి, మరియు సి విటమిన్లు , పొటాషియం పుష్కలంగా ఉండే పుచ్చకాయ నుంచి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయి. ఇంకా చెప్పాలంటే తక్కువ కెలోరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయి. పుచ్చకాయ జూస్ తాగేందుకు అనువైన పానీయం. ఎందుకంటే, అందులో 92% నీరు ఉంటుంది, పైగా కొలెస్ట్రాల్ లాంటివి అందులో ఉండవు.



అది వెంటనే తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఎందుకంటే నీటిని కలిగి ఉండడం వల్ల. బి విటమిన్లు శరీరానికి శక్తినందిస్తే.. పొటాషియం గుండెకు మేలు చేస్తుంది. వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం అయిపోకుండా కాపాడుతుంది. మీరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం. పుచ్చకాయలో కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు నిండి ఉన్నాయి.

ఇది పుచ్చకాయలు విరివిగా దొరికే కాలం. మృదువుగా, తీయగా, రసపూరితమైన పుచ్చకాయ ఈ వేసవికి చాలా ఉపయోగకరమైనది. వాటిని తింటే దాహం తీరిపోతుంది. అందులో సందేహం లేదు. కానీ, వాటిలో యాంటీ ఆక్సిడెంట్‌లు పుష్కలంగా ఉన్నాయన్న సంగతి మీకు తెలుసా?

**1. పురుష హార్మోనులను రెట్టింపు చేస్తుంది:** వేసవి తాపాన్ని తగ్గించే పుచ్చకాయ (తర్బూజా)లో ఉండే లైకోపీన్ అనే పదార్థం పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తిని పెంచుతుందని తాజా పరిశోధనల ద్వారా తెలుస్తోంది. అంతేగాకుండా ఈ లైకోపీన్ వీర్యకణాలు ఎక్కువసేపు సజీవంగా ఉండేలా కూడా చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. మామూలుగా పుచ్చకాయలో 92 శాతం నీళ్లే ఉంటాయి. అందులోని 8 శాతం లైకోపీన్ మాత్రం వీర్యవృద్ధిని పెంచటమేగాకుండా ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో సులక్షణాలను కలిగి ఉంది.


**2. బ్లాక్ హెడ్స్** : చర్మ రక్షణలో బాగంగా ముఖం, ముక్కు మీద ఏర్పడే బ్లాక్ హెడ్స్ ను తొలగించడం సహాయపడుతుంది.

**3. గుండెకు** : గుండెపోటు రిస్కును పుచ్చకాయతో తగ్గించుకోవచ్చు. పుచ్చకాయలో ఉండే ఫోలేట్‌వల్ల, విటమిన్-బి6వల్ల మహిళల్లో గుండె పోటు సంఘటనలు దాదాపు 50శాతం తగ్గినట్లు అధ్యయనాల్లో తేలింది. శరీరానికిహానికరమైన కొలెస్ట్రాల్ ఏర్పడటాన్ని అడ్డుకుంటాయి.

**4. వద్ధాప్యం:** వృద్ధాప్య ఛాయలను పోగొడుతుంది: వాటర్ మెలోన్ లో ఉండే లైకోపిన్, విటమిన్ సి మరియు విటమిన్ ఎ శరీరంలోని ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో బాగా సహాయపడుతుంది. అంలాగే యాంటీఆక్సిడెంట్స్ కూడా

ముడతలను, కళ్ళ కింద చారలను తొలగిస్తుంది.

**5. కీళ్ళ నొప్పులు:** బలమైన కీళ్ళ కోసం: దోసకాయలోని సిలికా కీళ్ళ జాయింట్లను, సహాయపడే కణజాలాలకు పటిష్టం చేయడానికి బాగా సహాయపడుతుంది. శరీరంలో యూరిక్ ఆమ్లం పెరుకోవడం ద్వార వచ్చే కీళ్ళ జబ్బులకు కీర రసంలో క్యారెట్ రసం కలిపి తాగితే ఎంతో మంచిది. ఆర్థరైటిస్ మరియు గౌట్ నివారణకు: ఆర్థరైటిస్ మరియు గౌట్ నొప్పి నివారణకు ఉపశమనం కలిగించే యూరిక్ అమ్లస్థాయిని





తగ్గిస్తుంది. ఎగ్జిమ , గౌట్ రోగులు క్రమం తప్పకుండ కీర రసం తీసుకోవడం వల్ల పలితం ఉంటుంది.

**6.ఫ్లూ:** మనందరికి తెలుసు జలుబు, దగ్గు, జ్వరం ఇటువంటి సాధారణ జబ్బుల నుండి బయటపడాటానికి వ్యాధినిరోధక శక్తి పెంచుకోవడానికి, సరైన ఆహార, పానియాలు తీసుకోవాలని. ఐతే అందులో కూడా ఫ్లూ నివారణకు సరైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అటువంటి సమయంలో పుచ్చకాయ బాగా సహాయపడుతుంది. ముక్కు మరియు గొంతు, మ్యూకస్ పొర యొక్క వాపు కూడా దోసకాయ గింజలు తగ్గిస్తుంది. దోసకాయ గింజలను పొడి చేసి నీటిలో కలిపి త్రాగడం వల్ల ఈ సమస్యలను సమర్ధవంతంగా నియంత్రించవచ్చు. **7. బరువు తగ్గడానికి:** కాని కర్బూజ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. కొవ్వు పదార్థాలు అత్యంత తక్కువుగానూ, పీచు పదార్థాలు అధికంగానూ ఉండే ఈ పండు బరువు తగ్గాలనుకునే వారికి వరం లాంటింది.

**8. కేశ సంరక్షణకు:** పుచ్చకాయలో ఉండే సిలికాన్ మరియు సల్ఫర్ జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడుతుంది. పాలకూర, క్యారెట్ రసాలకు కాస్త కీర రసం కలపి తరచు తాగితే శిరోజాలు చక్కగా పెరుగుతాయి.

**9. పళ్ళు మరియు మంచి చిగుళ్ళ ఆరోగ్యానికి:** దంతాల ఆరోగ్యానికి మరియు చిగుళ్ళ నుండి రక్తం కారుట, దంత క్షయం వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి పుచ్చకాయ రసం చాలా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆరోగ్యకరంగా ఉంచుతుంది.

**10. క్యాన్సర్:** పుచ్చకాయలో ఎరుపు రంగుకు కారణమైన లైకోపీన్ అనే కెరటినాయిడ్ పదార్థం ఉంటుంది. ఇది క్యాన్సర్లను రానివ్వకుండా కాపాడటమే కాకుండా గుండె జబ్బులను, మ్యాక్యులర్ డీజెనరేషన్‌ను (కంటిలోపలి పొర క్షీణించి పోవటం) సైతం నిరోధిస్తుంది. క్యాన్సర్ నివారణకోసం పుచ్చకాయను వాడుకోవచ్చు.

పుచ్చకాయలో బీటాకెరోటిన్ ఎక్కువ మొత్తాల్లో ఉంటుంది కాబట్టి క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తుంది. ముఖ్యంగా గొంతు, ఊపిరి తిత్తుల క్యాన్సర్లను, స్వరపేటిక క్యాన్సర్లను పుచ్చకాయలోని బీటా కెరోటిన్ గణనీయంగా నిరోధించినట్లు అమెరికన్ క్యాన్సర్ సొసైటీ నివేదికల్లో ప్రచురించింది. మరో ఆసక్తికరమైన అంశం ఉంది. ఇదే బీటాకెరోటిన్ పదార్థాన్ని సప్లిమెంట్ల రూపంలో వాడినప్పుడు ఈ ప్రయోజనం కనిపించలేదు.

# గవర్నర్ ఈ.ఎన్.సీ సందర్శన



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మంగళవారం విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్‌ని సందర్శించారు. వైస్ అడ్మ రాజేష్ పెంధార్కర్, ఏ.వీ.ఎస్.ఎం, వీ.ఎస్.ఎం. ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఈ ఎన్ సీ ఆయనకు స్వాగతం పలికి, ఉత్సవ గార్డ్‌ను అందజేశారు. గవర్నర్ ఈస్టర్న్ ఫ్లీట్ యొక్క స్వదేశీంగా నిర్మించబడిన గైడెడ్ మిస్సైల్ స్టెల్త్ ఫ్రిగేట్ ఐ.ఎన్.ఎస్ శివాలిక్‌ను సందర్శించారు, ఈ సమయంలో ఓడ మరియు తూర్పు నౌకాదళం పాత్ర మరియు సామర్థ్యాలపై ఆయనకు వివరించారు. గవర్నర్‌కి విశాఖపట్నం హార్బర్‌లో కూడా పడవలో పర్యటించి, నేవల్ డాక్‌యార్డ్‌లోని సౌకర్యాలను వివరించారు.



## ముగిసిన గవర్నర్ పర్యటన - ఘనంగా వీడ్కోలు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ జిల్లాలో గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ నాలుగు రోజుల పర్యటన ముగిసింది. ఈ నెల 8 వ తేది నుండి నాలుగు రోజుల పాటు విశాఖ జిల్లాలో పలు కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం అయన విజయ వాడకు తిరిగి బయలుదేరారు. విశాఖ జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, ఇతర అధికారులు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# చట్టం ఎవరికి అతీతం కాదు

### - వైసీపీ నగర అధ్యక్షుడు కోలా




మధురవాడ (విజయభాను న్యూస్) : చంద్రబాబు నాయుడు అరెస్టులో ప్రభుత్వ కుట్ర లేదని, 371 కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగింది కాబట్టే జైలు పాలు అయ్యారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ కోల గురువులు స్పష్టం చేసారు. మంగళవారం ఎండాడ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరికి అతీతం కాదని చంద్రబాబు విషయంలో తేటతెల్లమైందన్నారు. బాబు చేసిన నేరాలపై సమాధానం చెప్పకుండా ప్రభుత్వాన్ని తప్పు పట్టడం, విమర్శించడం సరైనది కాదన్నారు.

ఆర్థిక నేరాలకు, కుంభకోణాలకు పాల్పడిన చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయటం అన్యాయం అంటూ బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీలు ఆందోళనకు దిగడం హాస్యాస్ప దమన్నారు. చంద్రబాబు నాయుడు పై కక్ష సాధించాలన్న ఉద్దేశం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైసిపి ప్రభుత్వానికి లేదని, ఆయన తప్పు చేశారు కాబట్టే అరెస్టు చేసారని నిజా నిజాలు కోర్టు తేలుస్తుందని, ప్రజలు గమనించి సమన్వయం పాటించాలని కోరారు.

# పట్టణ వాతావరణం పై యువత భాగస్వామ్యం కావాలి




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** పట్టణ వాతావరణం పై యువతను భాగస్వాములుగా చేయాలని ఉద్దేశంతో జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ సూచనల మేరకు జివిఎంసి, ఎస్ ఆర్ యు, ఎన్ ఐ వి ఏ సంయుక్తంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనే సమావేశ మందిరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు వాతావరణ పై అవగాహన, వాతావరణ ప్రభావాలను ముందే గుర్తించి ఆయా ప్రాంతాలను విపత్తుల నుండి సురక్షితంగా ఉంచడమే ఈ సమీక్ష ఉద్దేశం. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ వారు విశాఖపట్నం కొచ్చి భువనేశ్వర్, సూరత్, పూణే మొదలైన నగరాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రాథమిక దశ నుండే వాతావరణ ప్రభావం పై విద్యార్థులకు బోధించడం, సముద్ర తీర ప్రాంతంలోని మత్స్యకారులకు, నగర ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆంధ్ర యూనివర్సిటీ అధ్యాపకులు, ఎన్జీవోస్, విశాఖపట్నం ఇండియన్ మెట్రాజికల్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, అధ్యాపకులు, స్టూడెంట్స్, సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్, పలువురు డాక్టర్లు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని చర్చించారు.

# పోలీస్ జిమ్, డైనింగ్ రూమ్ ప్రారంభం




నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్. నగర అర్మ్డ్ రిజర్వు ఆవరణలో గల ఆధునీకరించిన పోలీస్ జిమ్‌ను, పోలీస్ కమిషనర్ కార్యాలయం సెల్లార్ వద్ద నూతనముగా ఏర్పాటు చేసిన డైనింగ్ రూమ్ నూ ప్రారంభించారు. కోరమండల్, సి.ఎం.ఆర్ గ్రూప్ సంస్థలు దాతలుగా ముందుకు వచ్చి పోలీస్ జిమ్ ఆధునీకరించుటకు నిధులను విరాళామిచ్చారనీ, నగర పోలీసు శాఖ తరపున సీపీ వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం తగిన వ్యాయామాలు చేస్తూ, ఎల్లప్పుడూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీస్ జిమ్ ను ఆధునీకరించినట్లు సీపీ ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) వి.విద్యా సాగర్ నాయుడు, ఐ.పీ.ఎస్, డి.సి.పి-2(లా అండ్ ఆర్డర్) కే.ఆనంద రెడ్డి, డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న,ఏ.డీ.సీ.పీ (అడ్మిన్) ఎం.ఆర్.కే రాజు, ఏ.డీ.సీ.పీ (ఎస్.బి) ఈ.నాగేంద్రుడు, ఏ.డి.సి.పి (ఏ.అర్) కే.సుబ్రహ్మణ్యం , ఏ.సి.పిలు, ఆర్.ఐ లూ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏయూలో యానిమల్ హౌస్ ఏర్పాటు

### పరిశోధకులకు ఎంతో ఉపయుక్తంగా ఏర్పాటు

### ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకున్న రొడెంటా బయోసర్వి




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శాస్త్రీయ పరిశోధనలకు ఉప యుక్తంగా యానిమల్ హౌస్ ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి ఏయూతో హైదరాబాద్‌కి చెందిన రొడెంటా బయోసర్వి సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రొడెంట బయోసర్వి సంస్థ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ కె.ఆనంద్ కుమార్‌లు సంతకాలు చేసారు. విశ్వవిద్యాలయంలో ఫార్మశీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, జువాలజీతో పాటు జీవశాస్త్ర కోర్సులను అభ్యశించే పీజీ, పిహెచ్‌డి విద్యార్థులకు ఉపయుక్తంగా దీనిని ఏర్పాటుచేస్తున్నారు. ఏయూలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలిమెంట్ భవనానికి అనుసంధానంగా దీనిని ఏర్పాటు చేయనున్నారు. నెల రోజుల్లో ఈ కేంద్రం పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించనుంది. కార్యక్రమంలో ఏయూ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఈశ్వర కుమార్, గిరిజా శంకర్, శైలజ, మురళీకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో ఇటువంటి కేంద్రం ఉండటం చాలా అరుదైన విషయమని, రెండు దశల్లో దీనిని విస్తరిస్తామని అన్నారు. ఏయూ విద్యార్థులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా నిలపడంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడానికి ఉపయుక్తంగా దీనిని తీర్చిదిద్దాలని సూచించారు. దీనికి ఏయూ సంపూర్ణ సహకారం, భాగస్వామ్యం అందిస్తుందన్నారు. రొడెంటా సిఎస్ఓ డాక్టర్ కె.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నగరంలోని వివిధ పరిశ్రమల అవసరాలు తీర్చుతూ ఆదాయ వనరుగా సైతం ఈ కేంద్రం నిలుస్తుందని అన్నారు.

# డీజిల్ వాహనాలకు గుడ్‌బై చెప్పండి..

### వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ: డీజిల్ వాహనాలు తయారీ చేస్తున్న కంపెనీలకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వార్నింగ్ ఇచ్చారు. డీజిల్ కార్లపై అదనంగా పది శాతం జీఎస్టీని విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో డీజిల్ కార్ల ధరలకు మరింత రెక్కలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ట్యాక్స్‌ను పెంచడం వల్ల ఆ కంపెనీలు తమ డీజిల్ కార్లను అమ్మడంలో ఇబ్బంది పడుతాయని కేంద్ర మంత్రి తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. డీజిల్ వాహనాలకు త్వరగా గుడ్‌బై చెప్పాలని, లేదంటే ఆ వాహనాలపై పన్ను శాతాన్ని పెంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డీజిల్ వాహనాల వల్ల కాలుష్యం అధికం అవుతోందని, అందుకే పది శాతం అధిక పన్ను వేయాలని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖకు ప్రపోజల్ కూడా ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. డీజిల్ వాహనాల సంఖ్యను తగ్గించే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడుతున్నట్లు మంత్రి తెలిపారు.

డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని కేంద్రం యోచిస్తున్నది. కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటన చేసిన నేపథ్యంలో.. టాటా మోటార్స్, మహేంద్ర అండ్ మహేంద్ర, అశోక్ లేలాండ్ కంపెనీల షేర్లు పడిపోయాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com